

వైభవంగా శ్రీ రంగనాయకు ని కళ్యాణం

2

మనం

కృష్ణా-గుంటూరు

ఎన్టీఆర్, పల్నాడు, బాపట్ల

మంగళవారం - 3 - ఫిబ్రవరి - 2026 పేజీలు-5

## బాల్య వివాహ రహిత సమాజ నిర్మాణానికి కృషిచేద్దాం



**విజయవాడ కలెక్టరేట్ ఫిబ్రవరి 2 (మనం న్యూస్ )** బాల్య వివాహ రహిత జిల్లాగా ఎన్‌టీఆర్ జిల్లాను తీర్చిదిద్ది, ఆదర్శంగా నిలపడంలో ప్రతిఒక్కరూ చేయిచేయి కలపాలని, పిల్లలకు బంగారు భవిష్యత్తు అందించేందుకు నిబద్ధతతో కృషి చేయాల్సిన అవసరముందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు. వాసవ్య మహిళా మండలి (వీఎంఎం) – బాల్య వివాహ విముక్తి రథాన్ని కలెక్టర్ లక్ష్మీశ సోమవారం కలెక్టరేట్‌లో జెండా ఊపి ప్రారంభించారు. బాల్య వివాహాలకు వ్యతిరేకంగా సంతకం చేసి విస్తృత ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ సామాజిక బాధ్యతగా వాసవ్య మహిళా మండలి ఓ మంచి కార్యక్రమాన్ని చేపడుతోందన్నారు.

వివరాలు 3 లో..

## అసభ్య రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలి

వివరాలు 4 లో..

### అంబటి రాంబాబు జోగి రమేష్ పేర్ని నాని

# ఫోటోలు దగ్ధం చేసిన టిడిపి నిరసనకారులు



**విజయవాడ తూర్పు ఫిబ్రవరి 2 (మనం న్యూస్ )** అంబటి రాంబాబు, జోగి రమేష్, పేర్ని నానీలు ముఖ్యమంత్రి చంద్రబాబు పై, మంత్రి లోకేష్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు ఖండిస్తూ. ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఆవరణ లో అంబటి, పేర్ని, జోగి ఫోటోల ను దగ్ధం చేస్తూ నిరసన రాష్ట్ర పార్టీ కార్యని ర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్, రాష్ట్ర గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ శొంఠి శివరాం ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ తిరుమల తిరుపతి కల్తీ నెయ్యి వ్యవహారం లో జైలు పాలు అవ్వక తప్పదని గ్రహించిన జగన్ రెడ్డి డైవర్షన్ పాలిటిక్స్ లో భాగంగా వైసీపీలో ఉన్న బీసీలను, కాపులను రెచ్చగొట్టి చంద్రబాబు, లోకేష్‌లపై బూతు పురాణం మొదలు పెట్టించాడని విమర్శించారు. సభ్య సమాజం వినలేని బూతులను మాజీ మంత్రులు, వైసీపీ నాయకులు మాట్లాడడం చూసి రాష్ట్ర ప్రజలు చీదరించుకుంటున్నారన్నారు. 2019 నుండి 2024 వరకు మీరు చేసిన అరాచకాలు, అక్రమ అరెస్టులు, అణచివేతలు మరిచి పోయారా అని ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీలో బీసీ నాయకులైన అచ్చం నాయుడు , కొల్లు రవీంద్ర, చింతకాయల అయ్యన్నపాత్రుడు ని ఎలా హింస పెట్టి వేధించారో రాష్ట్ర ప్రజలందరూ చూశారు అన్నారు. గత వైసిపి పాలనలో రాష్ట్రం అధోగతి పాలు అయిందని, అందుకే ప్రజలు జగన్ రెడ్డి అరాచకాలను సహించలేక కూటమి పార్టీలకు 164 సీట్లు ఇచ్చి గెలిపించారని, వైసిపిని 151 నుంచి 11 సీట్లకు పరిమితం చేశారు అన్నారు.

వివరాలు 3 లో..

## నియంతృత్వానికి హద్దులు దాటిన నిదర్శనం

### మా నేతల ఇళ్లపై దాడులు : చంద్రబాబుకు రిటర్న్ గిఫ్ట్ ఖాయం: సజ్జల



కొండపల్లి, ఫిబ్రవరి 2 (మనం న్యూస్) రాష్ట్రంలో నియంతృత్వ పాలన సాగుతోందని, వైయస్సార్‌సీపీ నేతల ఇళ్లపై పోలీసుల సమక్షంలోనే జరుగుతున్న దాడులే ఇందుకు నిదర్శనమని వైసీపీ పార్టీ స్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. సోమవారం నాడు ఇబ్రహీంపట్నంలో తెలుగుదేశం పార్టీ దాడికి గురైన మాజీ మంత్రి జోగి రమేశ్ ఇంటిని ఆయన పార్టీ నేతలతో కలిసి సందర్శించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ టీడీపీ నాయకులు, రౌడీషీటర్లు, అసాంఘిక శక్తులను ఉపయోగించి పక్కా వ్యూహంతోనే ఈ దాడులు చేశారని ఆరోపించారు.

వివరాలు 3 లో..

## పరిశ్రమలకు జిల్లాలో పూర్తి సహకారం.. కలెక్టర్



2

# రెవెన్యూ క్లినిక్ అర్జీలపై ప్రత్యేక దృష్టిపెట్టండి

**అర్జీదారుల సమస్యను వీలైనంత త్వరగా పరిష్కరించండి.**
**జిల్లాస్థాయి పీజీఆర్ఎస్ కార్యక్రమానికి 211 అర్జీలు.**
**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**



**విజయవాడ కలెక్టరేట్ ఫిబ్రవరి 2 (మనం న్యూస్ )** రాష్ట్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాస్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) సందర్భంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న రెవెన్యూ క్లినిక్ ద్వారా అందుతున్న అర్జీలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని, వీలైనంత త్వరగా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ లక్ష్మీశ.. జాయింట్ కలెక్టర్ ఎస్. ఇలక్కియ, డీఆర్వో ఎం.లక్ష్మీనరసింహం తో కలిసి రెవెన్యూ క్లినిక్, పీజీఆర్ఎస్ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటి సత్వర పరిష్కారానికి ఆదేశాలిచ్చారు. పీజీఆర్ఎస్ నాన్ రెవెన్యూ కింద మొత్తం 136 అర్జీలు రాగా వీటిలో పురపాలక శాఖకు 36, పోలీసు శాఖకు 21, పంచాయతీరాజ్‌కు 20 అర్జీలు ఉన్నాయి. డీఆర్డీఏకు 10, గృహ నిర్మాణానికి 6 అర్జీలు రాగా విభిన్న ప్రతిభావంతుల సంక్షేమం, ఆరోగ్య శాఖకు అయిదు చొప్పున, పౌర సరఫరాలు, ఉపాధికల్పన, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్‌కు మూడు చొప్పున అర్జీలు వచ్చాయి. వ్యవసాయం, విద్యుత్, అడవులు, ఇరిగేషన్, మైన్స్, టూరిజం, ఖజానా శాఖలకు రెండు చొప్పున, సీపీవో, విద్య, గ్రౌండ్ వాటర్, ఐసీడీఎస్, మార్కెటింగ్, గ్రామీణ నీటి సరఫరా, నైపుణ్యాభివృద్ధి, సాంఘిక సంక్షేమం, సాంకేతిక విద్య, గ్రంథాలయ శాఖలకు ఒకటి చొప్పున అర్జీలు ఉన్నాయి. రెవెన్యూ క్లినిక్ ద్వారా 75 అర్జీలు వచ్చాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ పీజీఆర్ఎస్ ద్వారా వచ్చే ప్రతి అర్జీని క్షుణ్నంగా పరిశీలించి, నిర్దిష్ట గడువులోగా పరిష్కరించాలని, ఈ కార్యక్రమం అమల్లో జిల్లాను ముందు వరుసలో నిలపాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, నందిగామ ఆర్‌డీవో కె.బాలకృష్ణ, తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, గ్రామ, వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి, ఏసీపీ కె.వెంకటేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పరిశ్రమలకు జిల్లాలో పూర్తి సహకారం.. కలెక్టర్

**మచిలీపట్నం ఫిబ్రవరి 2 మనంన్యూస్ :** జిల్లాలో అనుమతులు పొందిన పరిశ్రమలు నెలకొల్పుటకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేలా ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ పరిశ్రమల నెలకొల్పుటపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించి ప్రత్యేక అధికారుల వారీగా సమీక్షించారు. సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 237 పరిశ్రమల యూనిట్లు నెలకొల్పుటకు అనుమతులు ఇచ్చినప్పటికీ సంస్థాగతంగా కొన్ని ఇబ్బందులు, సమస్యలు ఉండటంతో వాటిని సత్వరమే పరిష్కరించేందుకు ప్రత్యేక అధికారులను నియమించామన్నారు. ఇతర ప్రభుత్వ అధికారులతో సహకారం అందిస్తున్నప్పటికీ, మూడు పర్యాయాలు సమావేశాలు నిర్వహించినప్పటికీ సరైన శ్రద్ధ చూపటం లేదని, సరైన పురోగతి రాకపోవడం ఏమిటని జిల్లా కలెక్టర్ కలెక్టర్ పరిశ్రమల అధికారులను, ఏపీఐఐసీ అధికారులను ప్రశ్నించారు. బిల్డింగ్ ప్రణాళిక ఆమోదంలో గాని సరిహద్దుల ఏర్పాటు చేయడంలో గాని మౌలిక సదుపాయాలు కల్పించడంలో గాని సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. సమస్యలు పరిష్కరించాక కూడా యూనిట్లు ప్రారంభించక పోతే వారికి తప్పనిసరిగా నోటీసులు జారీ చేయాలని స్పష్టం చేశారు. .మల్లవల్లి పారిశ్రామికవాడలో పునాదిరాళ్లు ఏర్పాటు చేయడం జరిగిందనే విషయం ప్రతి ఒక్క పారిశ్రామికవేత్తకు వెంటనే తెలియజేయాలన్నారు. మరల 15 రోజులకు సమావేశం నిర్వహిస్తానని ఆలోగా మంచి పురోగతి సాధించాలని తెలిపారు.



# శ్రీ కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులకు దర్శనం సులభంతరం చేస్తూ ఏర్పాట్లు

## ఈవో శ్రీన నాయక్



**విజయవాడ ఇంద్రకీలాద్రి ఫిబ్రవరి 2 (మనం న్యూస్ )** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానానికి విచ్చేసే లక్షలాది మంది భక్తులకు అమ్మవారి దర్శనాన్ని మరింత సులభతరం చేస్తూ, మౌలిక సదుపాయాల కల్పనలో ఎక్కడా రాజీ పడకూడదని ఆలయ కార్యనిర్వహణాధికారి వికె శీనా నాయక్ అధికారులను ఆదేశించారు. దేవస్థాన కార్యాలయంలో ఇంజినీరింగ్, ఐటీ, పరిపాలన మరియు లీజు విభాగాల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. సమావేశంలోని ముఖ్యాంశాలు: ఐటీ విభాగం డిజిటల్ సేవల విస్తరణ: ఆన్‌లైన్ ప్రోటోకాల్: అంతరాలయం, ముఖమండపం దర్శన టిక్కెట్లు మరియు వివిధ రకాల ఆర్జిత సేవలను భక్తులు ఆన్‌లైన్‌లో సులభంగా బుక్ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని ఐటీ విభాగాన్ని ఆదేశించారు. క్యూఆర్ కోడ్ స్కానింగ్: క్యూ లైన్లలో టిక్కెట్ల తనిఖీ సమయాన్ని తగ్గించేందుకు అత్యాధునిక స్కానర్లను అందుబాటులోకి తేవాలని సూచించారు. ఇంజినీరింగ్ విభాగం – అభివృద్ధి పనులు: మౌలిక సదుపాయాలు: ఇంద్రకీలాద్రిపై భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని క్యూ లైన్ల నిర్వహణ, అన్నదాన భవనం, లడ్డు పోటు తదితర నిర్మాణాలు పై ప్రత్యేక దృష్టి సారించాలని ఇంజినీరింగ్ అధికారులను కోరారు. కొత్త ప్రాజెక్టులు: ఘాట్ రోడ్డు మరియు మెట్ల మార్గంలో భక్తులకు అవసరమైన తాగునీరు, నీడ సదుపాయాల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

లీజు మరియు పరిపాలన: ఆదాయ వనరుల క్రమబద్ధీకరణ: దేవస్థానానికి చెందిన లీజు బకాయిలను వెంటనే వసూలు చేయాలని, నిబంధనలు అతిక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలని లీజు విభాగాన్ని ఆదేశించారు.

భక్తుల రక్షణ: భద్రతా సిబ్బంది మరియు ఆలయ సిబ్బంది భక్తులతో అత్యంత మర్యాదగా ప్రవర్తించేలా పర్యవేక్షించాలని పరిపాలనా అధికారులకు సూచించారు.

ప్రసాదం కౌంటర్ల వద్ద భక్తులు వేచి ఉండే సమయాన్ని తగ్గించేందుకు అదనపు కౌంటర్లను ఏర్పాటు చేయాలని, ఆన్‌లైన్‌లో ప్రసాదం బుకింగ్ సౌకర్యాన్ని మరింత పటిష్టం చేయాలని నిర్ణయించారు.

“విజయవాడ కనకదుర్గమ్మ దర్శనానికి వచ్చే ప్రతి భక్తుడు సంతృప్తికరమైన అనుభూతితో వెళ్లాలన్నదే ప్రభుత్వ లక్ష్యం కు అనుగుణంగా సాంకేతికతను వాడుకుంటూ దర్శన వేళల్లో పారదర్శకతను పెంచాలని కోరారు.

ఈ సమీక్షా సమావేశంలో కార్యనిర్వాహక ఇంజినీర్లు శ్రీ కోటేశ్వరరావు, శ్రీ రాంబాబు, అసిస్టెంట్ కమిషనర్ శ్రీ రంగారావు, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ రమేష్ బాబు, ఐటీ విభాగం ప్రతినిధులు మరియు ఇతర ముఖ్య సిబ్బంది పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ రంగనాయకుని కళ్యాణం

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 2 మనం న్యూస్ :** శ్రీ భూ సమేత రంగనాయక స్వామి వారి కళ్యాణం ఆదివారం రాత్రి వైభవంగా జరిగింది. జగ్గయ్యపేట పట్టణంలోని చారిత్రక ప్రాశస్తం గల శ్రీ రంగనాయక స్వామి వారి వార్షిక కళ్యాణ మహోత్సవం మాఘ పౌర్ణమి సందర్భంగా ఆదివారం రాత్రి వైభవంగా నిర్వహించారు. విద్యుత్ దీప అలంకరణలు పూలతో అలంకరించిన కళ్యాణ మండపంలో శ్రీ దేవి భూదేవి అమ్మ వార్లతో శ్రీ రంగనాయక స్వామి వారి కళ్యాణ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు తిరునగరి రామకృష్ణమాచార్యులు ఆధ్వర్యంలో పరంకుశం వాసుదేవా చార్యులు యాగ్నిక నిర్వహణలో అర్చక బృందం శాస్త్రోక్తంగా నిర్వహించారు. షరాబు వర్తక సంఘం అధ్యక్షులు మాజీ మున్సిపల్ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు, సునీత దంపతులు స్వామివారి కల్యాణ మహోత్సవ పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయ కార్య నిర్వహణ అధికారి జయప్రకాష్ బాబు ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లను చేశారు. తొలు త శ్రీదేవి భూదేవి సమేత శ్రీ రంగనాయక స్వామి వారి ఎదుర్కోల ఉత్సవాన్ని ఆలయంలో నిర్వహించారు. అనంతరం వైభవంగా అలంకరించిన కల్యాణ మండపంలో స్వామివారి కల్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని తిలకించారు.



# పోలంపల్లి గ్రామంలో బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గారు




**వత్సవాయి మండలం, ఫిబ్రవరి 2 (మనం న్యూస్ ):** పోలంపల్లి గ్రామంలో, పోలంపల్లి నుండి మున్నేరు వైపు వెళ్లే నూతనంగా నిర్మించనున్న బీటీ (దీ) రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గారు ముఖ్య అతిథిగా హాజరై, గ్రామ ప్రజలతో కలిసి కొబ్బరికాయ కొట్టి రోడ్డు నిర్మాణ పనులకు శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) గారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ముఖ్యంగా రవాణా సౌకర్యాలు మెరుగుపడితే రైతులు, కార్మికులు, విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. పోలంపల్లి గ్రామ ప్రజల ఎన్నో ఏళ్ల కల అయిన ఈ బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయితే గ్రామానికి కొత్త రూపు రానుందని పేర్కొన్నారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు గారు, స్థానిక నాయకులు మరియు వివిధ గ్రామాల పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు మరియు పెద్ద సంఖ్యలో స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి జోగి రమేష్ కుటుంబ సభ్యులను సజ్జల రామకృష్ణారెడ్డి వైకాపా నేతలతో కలిసి పరామర్శించిన తన్నీరు నాగేశ్వరరావు



**జగ్గయ్యపేట ఫిబ్రవరి 2 మనం న్యూస్ :** తెలుగుదేశం పార్టీ కార్యకర్తల దాడిలో ధ్వంచమైన జోగి రమేష్ నివాసాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి తదితర నేతలతో కలిసి జగ్గయ్యపేట నియోజకవర్గ ఇన్చార్జి తన్నీరు నాగేశ్వరరావు పరిశీలించారు. మాజీ మంత్రులు వెలంపల్లి శ్రీనివాసరావు , మెరుగు నాగార్జున, చెల్లుబోయిన వేణు గోపాల కృష్ణ, కారుమూరి నాగేశ్వరరావు, పివిశ్వరూప్, శాసనమండలి సభ్యులు లేళ్ల అప్పిరెడ్డి , మాజీ విప్ ముదునూరి ప్రసాద్ రాజు , మాజీ ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు , నల్లగట్ల స్వామి దాస్ , మొండితోక జగన్ మోహన్ రావు, సీనియర్ నాయకులు పూనూరు గౌతమ్ రెడ్డి, ఎన్టీఆర్ జిల్లా పార్టీ అధ్యక్షులు దేవినేని అవినాష్ ,నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి , తదితరులతో కలిసి పరిశీలించారు. ఇబ్రహీంపట్నం లోని జోగి రమేష్ నివాసానికి వెళ్లిన సజ్జల రామకృష్ణారెడ్డి , జోగి రమేష్ ని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని, అధైర్యపడొద్దని భరోసా ఇచ్చారు. అనంతరం టీడీపీ గూండాల దాడిలో ధ్వంసమైన ఇంటిని పరిశీలించారు.

# శాప్ విసి & ఎండి భరణి ని అభినందించి సత్కరించిన శాప్ చైర్మన్ రవి నాయుడు



**విజయవాడ స్పోర్ట్స్ ఫిబ్రవరి 2 (మనం న్యూస్)** జనవరి 20వ తేదీన ఉదయం 10.00 గంటలకు శాప్ వైస్ చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ ఎస్. భరణి, ఐఎఫ్ఎస్ దక్షిణ అమెరికాలోని అత్యున్నత శిఖరం మౌంట్ అకోంకాగ్వా (6,962 మీటర్లు)ను విజయవంతంగా అధిరోహించి అరుదైన ఘనతను సాధించారు. ఈ సందర్భంగా విజయవాడలోని శాప్ ప్రధాన కార్యాలయంలో శాప్ చైర్మన్ రవి నాయుడు భరణి ని ఘనంగా సత్కరించి హృదయపూర్వక అభినందనలు తెలిపారు. అత్యంత క్లిష్టమైన వాతావరణ పరిస్థితులు, తీవ్రమైన చలిని ఎదుర్కొంటూ ఆమె ఈ విజయాన్ని సాధించడం అపూర్వమని ఆయన ప్రశంసించారు. అలాగే భరణి ఈ ఘన విజయం కేవలం వ్యక్తిగత సాధన మాత్రమే కాకుండా, మహిళలకు, యువతకు, ముఖ్యంగా క్రీడాకారులకు గొప్ప స్ఫూర్తిగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు. పట్టుదల, ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చని ఆమె తన విజయంతో నిరూపించారని రవి నాయుడు అన్నారు.

# బాల్య వివాహ రహిత సమాజ నిర్మాణానికి కృషిచేద్దాం

## పిల్లల బంగారు భవిష్యత్తుకు చేయీచేయీ కలుపుదాం... జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**మొదటి పేజీ తరువాయి**

వసుధైవ కుటుంబంలో భాగమైన మనందరం బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించి, బాల్య వివాహాలు జరక్కుండా కలిసికట్టుగా కృషిచేయాల్సి ఉందన్నారు. చట్టాలను గౌరవిస్తూ, నిబంధనలు పాటిస్తూ బాల్య వివాహాలకు వ్యతిరేకంగా గళమెత్తాల్సిన అవసరముంద న్నారు. ఈ ప్రచార రథం ద్వారా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో బాల్య వివాహాల దుష్పరిణామాలు, చట్టాలుపై అవగాహన కల్పించడం జరుగుతుం దన్నారు. చైల్డ్ హెల్ప్‌లైన్ (1098), ఉమెన్ హెల్ప్‌లైన్ (181) కూడా అందుబాటులో ఉన్నాయని.. ఎవరైనా ఈ నంబర్లకు ఫోన్ చేసి సమాచారం అందించవచ్చన్నారు. ఈ ప్రచార రథం ద్వారా బాల్య వివాహాలపై అవగాహన కల్పించడంతో పాటు లక్ష మందికి పైగా ప్రజల నుంచి సంతకాలు సేకరించాలని ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ వాసవ్య మహిళా మండలి బృందానికి సూచించారు. కార్యక్రమంలో వాసవ్య మహిళా మండలి ప్రెసిడెంట్ డా. బి.కీర్తి, ప్రాజెక్టు డైరెక్టర్ రామానుజయ, జిల్లా స్త్రీ, శిశు సంక్షేమ అధికారి రుక్సానా సుల్తానా బేగం, డీసీపీయూ ఎం.రాజేశ్వ రరావు తదితరులు పాల్గొన్నారు

# నియంతృత్వానికి హద్దులు దాటిన నిదర్శనం

**మొదటి పేజీ తరువాయి**

పోలీసుల సమక్షంలోనే పెట్రోల్ బాంబులు విసిరినా చర్యలు తీసుకోకపోవడం దుర్మార్గమైన పాలనకు నిదర్శనమన్నారు. ఫిర్యాదు చేసేందుకు వెళ్లినా అనుమతించకపోవడం, తిరిగి బాధితులపైనే కేసులు పెట్టడం దారుణమని విమర్శించారు. జోగి రమేశ్ ఇంటిపై దాడి జరిగినప్పటికీ ఇప్పటివరకు పంచనామా కూడా చేయలేదని, అదే సమయంలో ఆయనపై నాన్ బెయిలబుల్ కేసులు పెట్టడం రాజకీయ కక్షకు పరాకాష్ట అన్నారు. ఇలాంటి దాడులను ప్రజాస్వామ్య పద్ధతిలోనే ఎదుర్కొంటామని, కోర్టులు, జాతీయ స్థాయి సంస్థలను ఆశ్రయిస్తామని తెలిపారు. "మేం అధికారంలోకి రాగానే జరిగిన ప్రతి దాడికి వడ్డీతో సహా చట్టబద్ధంగా లెక్కతేలుస్తాం. చంద్రబాబుకు రిటర్న్ గిఫ్ట్ తప్పదు" అని సజ్జల హెచ్చరించారు. ఈ దాడులతో వైయస్సార్‌సీపీ నేతల మనోధైర్యం ఎక్కడా తగ్గలేదని, ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.

**పోలీస్ స్టేషన్‌లో వైసీపీ నాయకుల ఫిర్యాదు**

జోగి రమేష్ ఇంటిపై తెలుగుదేశం పార్టీ నాయకులు దాడి చేశారంటూ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు పార్టీ లీగల్ సెల్ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని పోలీసులను వారు కోరారు.



# ఎన్టీఆర్ జిల్లాలో హెయిర్ పికర్లకు జీవనోపాధి సహాయ డీబీఆర్‌సీ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



**విజయవాడ కలెక్టరేట్ ఫిబ్రవరి 2 (మనం న్యూస్ ):** ఎన్టీఆర్ జిల్లా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ (డీబీఆర్‌సీ) ఆధ్వర్యంలో. ఎన్టీఆర్ జిల్లాలో హెయిర్ పికర్ల కోసం జీవనోపాధి సహాయ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా 33 మంది మహిళా హెయిర్ పికర్లకు అల్యూమినియం పాత్రలను జీవనోపాధి సాధనాలుగా అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా మహిళలు ఇళ్లకు వెళ్లి హెయిర్‌ను కొనుగోలు చేసి, దానికి ప్రతిగా ఉపయోగపడే అల్యూమినియం పాత్రలను ఇవ్వడం ద్వారా తమ సంప్రదాయ వృత్తిని కొనసాగిస్తూ ఆదాయాన్ని పెంచుకునే అవకాశం కలుగుతుంది. ఇది వారి జీవనోపాధిని బలోపేతం చేసే దిశగా ఒక కీలక చర్యగా నిలుస్తుంది. జమీ రామాదేవి, ఎన్టీఆర్ జిల్లా కోఆర్డినేటర్ అధ్యక్షత వహించారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ వారు జీవనోపాధి సహాయ సామగ్రిని మహిళలకు అందజేసి, లబ్ధిదారులతో మాట్లాడారు. వారు ఈ వ్యాపారాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలని భావిస్తున్నారో తెలుసుకున్నారు. డీబీఆర్‌సీ ఇలాంటి అర్థవంతమైన జీవనోపాధి కార్యక్రమాన్ని అమలు చేయడంపై కలెక్టర్ ప్రశంసలు వ్యక్తం చేస్తూ, మరింత మంది మహిళలకు ఈ కార్యక్రమాన్ని విస్తరించాలని సూచించారు. ఈ సందర్భంగా డీబీఆర్‌సీ డిప్యూటీ డైరెక్టర్ చి. సామ్యూల్ అనిల్ కుమార్ మాట్లాడుతూ, అంచున ఉన్న సముదాయాల జీవితాల్లో మార్పు తీసుకురావడం, వారి ఆదాయాన్ని పెంపొందించడం లక్ష్యంగా డీబీఆర్‌సీ జీవనోపాధి బలోపేత కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. ఇప్పటివరకు 620 మంది వ్యర్థ సేకరించేవారు / హెయిర్ పికర్లకు జీవనోపాధి సహాయం అందించామని తెలిపారు. ఈ సహాయాన్ని సమర్థవంతంగా వినియోగించుకొని మహిళలు మెరుగైన ఆదాయం, మెరుగైన జీవన ప్రమాణాలు సాధించాలని డీబీఆర్‌సీ ఆకాంక్ష వ్యక్తం చేసింది. అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ (యూసీడీ) ప్రాజెక్ట్ ఆఫీసర్ పి. వెంకట్ నారాయణ ఈ కార్యక్రమంలో పాల్గొని, పీ 4 ప్రోగ్రాము లో భాగంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేసినందుకు డీబీఆర్‌సీని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీబీఆర్‌సీ సిటీ కోఆర్డినేటర్లు బండేల రమేష్, మట్టపూడి ప్రవల్లిక, నందేటి అనితతో పాటు సముదాయ సభ్యులు పాల్గొన్నారు. ఈ జీవనోపాధి సహాయ కార్యక్రమానికి మొత్తం వ్యయం రూ. 2,64,000/- (రెండు లక్షల అరవై నాలుగు వేల రూపాయలు)

# పోచంపల్లి ఆర్.సి.యం చర్చి సిల్వర్ జూబ్లీ 35వ వార్షికోత్సవ వేడుకలు


## వేడుకలలో పాల్గొన్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 2 మనం న్యూస్ :** జగ్గ య్యపేట మండలం, పోచంపల్లి గ్రామంలో నిర్వహించిన ఆర్. సి. యం చర్చి సిల్వర్ జూబ్లీ 35వ వార్షికోత్సవ వేడుకల్లో శాసన సభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భం గా చర్చి నిర్వాహకులు, క్రైస్తవ సోదర సోదరీమణులను ఎమ్మెల్యే రాజగోపాల్ని హృదయపూర్వకంగా అభినందించారు. బిసామాజిక ఐక్యత, మతసామరస్యం మన దేశ సంస్కృతికి ప్రతీకలని పేర్కొంటూ, ఇలాంటి వేడుకలు సమాజంలో సౌభ్రాతృత్వాన్ని మరింత బలోపేతం చేస్తాయని ఎమ్మెల్యే రాజగోపాల్ అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో-కన్వీనర్ ఉ పోచంపల్లి గ్రామ సొసైటీ చైర్మన్ ముల్లంగి రామకృష్ణారెడ్డి, జగ్గయ్యపేట మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు, గ్రామ సి ఎస్ ఐ చర్చి కమిటీ సభ్యులు, స్థానిక నాయకులు, సంఘ విశ్వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపరచాలి: మాజీ ఎమ్మెల్సీ వై.వీ.బీ. రాజేంద్రప్రసాద్

**ఉయ్యూరు ఫిబ్రవరి 2 (మనం న్యూస్) :** ఉయ్యూరు మండలం చిన్న ఓగిరాల ప్రధాన సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభు ఇంటీరియర్ గృహోపకరణాల కార్యాలయం ప్రారంభోత్సవానికి నిర్వాహకుల ఆహ్వానం మేరకు విచ్చేసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన యలమంచిలి బాబూ రాజేంద్రప్రసాద్. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నాయకత్వంలో యువనాయకుడు లోకేష్ రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకురావడంలో రాష్ట్ర వ్యాప్తంగా పారిశ్రామికంగా, సాంకేతికంగా అభివృద్ధి పరుగులు పెడుతున్నాయనీ, యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతున్నాయని, నిర్మాణ రంగంలో అభివృద్ధికి అమరావతిలో నిర్మాణాలు ఊతమిస్తున్నాయనీ, ప్రభు ఇంటీరియర్ నూతనంగా ప్రారంభిస్తున్న రామకృష్ణకు వ్యాపారంలో మంచి అవకాశాలు ఉన్నాయని ఆర్థికంగా పైకి రావాలని ఆకాంక్షించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్న ఓగిరాల తెదేపా అధ్యక్షులు ఓగిరాల నాగభూషణం, పాలడుగు శంకరయ్య, తదితర కూటమి నేతలు పాల్గొన్నారు.



# ఫోటోలు దగ్ధం చేసిన టిడిపి నిరసనకారులు

**మొదటి పేజీ తరువాయి**

ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని పునర్నిర్మానం చేసుకుంటూ, ఒక పక్క అభివృద్ధి, సంక్షేమం చూసుకుంటూ, గత 20 నెలలుగా చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి బాట పట్టింది అన్నారు. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. రాష్ట్రానికి దాదాపు 20 లక్షల కోట్లు పెట్టుబడులు వస్తున్నాయన్నారు. చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక, అడ్డుకోవాలని ఉద్దేశంతో రాష్ట్రంలో అలజడులు సృష్టించాలనే జగన్ రెడ్డి ఆలోచనలతో అంబటి రాంబాబు, పేర్ని, జోగి రమేష్ లతో విచ్చలవిడిగా మాకు ఆరాధ్య దైవమైన చంద్రబాబు ని, లోకేష్ ని బండ బూతులు తిట్టిస్తున్నారన్నారు. కానీ వీరందరూ రాబోయే రోజుల్లో బలి పశువులు అవ్వక తప్పదని హెచ్చరించారు. వీరందరూ మాట్లాడిన మాటలకు, గతంలో చేసిన లిక్కర్ స్కాముల, బియ్యం దోపిడీ, నీటి ప్రాజెక్టులలో అవినీతి, అక్రమాలకు న్యాయస్థానాల ముందు దోషులుగా నిలబడి శిక్ష అనుభవించక తప్పదు అన్నారు. ఒళ్ళు కొవ్వెక్కి మాట్లాడిన వైసిపి నాయకులు అందరు రాజకీయ సమాధి కాక తప్పదన్నారు. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు పన్నీనా రాష్ట్ర అభివృద్ధిని ఆపలేరని, వైసీపీ నాయకులపై చట్టపరంగా తీవ్రమైన చర్యలు ఉంటాయని, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు సమయమనం పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పామర్తి కిషోర్ బాబు, వకపట్ల గోపాలకృష్ణ (నాని), బత్తుల దుర్గారావు, జన్ను నాగరాజు, వాకా వెంకటేశ్వరరావు గౌడ్, సజ్జ రవి, కొర్రపాటి సురేంద్ర, మల్లెల విజయకుమార్, లీలా ప్రసాద్, కొసరాజు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# కృష్ణా జిల్లా పోలీస్ "మీకోసం" కార్యక్రమం



**మచిలపట్నం, ఫిబ్రవరి 2 (మనం న్యూస్) :** ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని చట్ట పరిధిలో పరిష్కరించాలనే ఉద్దేశంతో కృష్ణా జిల్లా పోలీస్ శాఖ నిర్వహించిన "మీకోసం" కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ వి. విద్యాసాగర్ నాయుడు జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను విన్నారు. ఫిర్యాదులపై సానుకూలంగా స్పందిస్తూ సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా ఆదేశాలు జారీ చేసి, నిర్ణీత గడువులో పరిష్కారం అందించాలని సూచించారు. సమస్య తీవ్రత ఏదైనా చట్టపరంగా పూర్తిస్థాయి విచారణ నిర్వహించి న్యాయం అందిస్తామని పోలీసులు తెలిపారు. నడవలేని స్థితిలో ఉన్న ఫిర్యాదుదారులకు పోలీస్ సిబ్బంది సహకారం అందించి ప్రశాంతంగా తమ సమస్యలను వివరించుకునేలా సహాయం చేశారు. ప్రజలు భయపడకుండా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో స్పందిస్తుందని పేర్కొన్నారు. ఈరోజు మీకోసం కార్యక్రమంలో మొత్తం 36 ఫిర్యాదులు అందాయి. మచిలీపట్నం నుంచి అప్పుల వివాదం, పామర్రు నుంచి కుటుంబ సమస్యలు, పెనమలూరు నుంచి పొరుగువారి వేధింపులపై ఫిర్యాదులు వచ్చినట్లు పోలీసులు వెల్లడించారు.

# మహిళా వ్యాపారస్తులకు అభివృద్ధి మెళుకువలు




కొండపల్లి, ఫిబ్రవరి 2,(మనం న్యూస్ ) మహిళా వ్యాపారస్తుల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా ఇబ్రహీంపట్నం మండలం ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం నాడు అధికారులు అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 280 మంది మహిళా వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ జిల్లా, కలెక్టర్ డాక్టర్. జి. లక్ష్మీషా హాజరై మాట్లాడుతూ, మహిళలు స్వయం ఉపాధి రంగంలో మరింత ముందుకు రావాలని సూచించారు. ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుంటూ వ్యాపారాలను విస్తరించుకోవాలని, మార్కెటింగ్, ఆర్థిక నిర్వహణపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ ప్రాజెక్ట్ డైరెక్టర్, ఎంపీడీఓ, ఎంపీపీ పాల్గొని మహిళలకు అందుబాటులో ఉన్న వివిధ సహాయ పథకాలు, రుణ సదుపాయాలపై వివరించారు. సమావేశం మహిళా వ్యాపారస్తులకు ఉపయోగకరంగా నిలిచిందని అధికారులు పేర్కొన్నారు.

# ముక్త్యాల పంచాయితీ లో అవినీతిపై పిజిఆర్ఎస్ లో కలెక్టర్ కు ఫిర్యాదు

## బాధ్యులపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చిన జిల్లా కలెక్టర్ లక్ష్మీశా

**జగ్గయ్యపేట ఫిబ్రవరి 2 మనం న్యూస్ :** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం, ముక్తేశ్వరపురం గ్రామ పంచాయతీలో జరిగిన అవినీతి అంశంలో జిల్లా పంచాయతీ అధికారి ( డిపిఓ ) తుది నివేదిక ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని గ్రామస్తులు సోమవారం విజయవాడ కలెక్టరెట్ లో సోమవారం నిర్వహించిన పి జి ఆర్ ఎస్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ను కలసిఫిర్యాదు చేయడం జరిగింది. 7 నెలలుగా అధికారులు పంచాయతీ అవినీతి నివేదిక ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని తెలిపారు. దీనిపై కలెక్టర్ లక్ష్మీ శ స్పందిస్తూ గ్రామ పంచాయతీ నివేదిక తన వద్దకు రావడం జరిగిందని, నివేదికను పరిశీలించి గ్రామ సర్పంచ్, కార్యదర్శులకు నోటీసులు అందజేసి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు షేక్ నాగుల్ మీరా, షేక్ షకీల్, అక్బర్, బిలాల్ తదితరులు పాల్గొన్నారు.



# రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన విద్యార్థిని

**గూడూరు ఫిబ్రవరి 2 మనం న్యూస్ :** రాష్ట్ర స్థాయిలో సత్తా చాటిన జబోచీ విద్యార్థిని కలెక్టర్ డీకే బాలాజీ అభినందించారు. జనవరి 27న నెల్లూరులోని ఎస్ వి సుబ్బారెడ్డి స్టేడియంలో జరిగిన 8 వ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పారా అథ్లెటిక్స్ ఛాంపియన్ షిప్ పోటీలలో కృష్ణాజిల్లా జిల్లా గూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకి చెందిన పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని అమీనా తబుసం 400 మీటర్ల పరుగు పందెంలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం సాధించినందుకు గాను జిల్లా కలెక్టర్ డీ.కే బాలాజీ అభినందించారు. పట్టుదలతో ఏదైనా సాధించవచ్చని వైకల్యం దేనికి అడ్డు కాదని జిల్లా కలెక్టర్ తెలిపారు.



# శ్రీ కనకదుర్గమ్మ ఉచిత ప్రసాద వితరణ

**విజయవాడ ఇంద్రకీలాద్రి ఫిబ్రవరి 2 (మనం న్యూస్)** శ్రీ అమ్మవారికి ఉచిత ప్రసాద వితరణ నిమిత్తం గుంటూరు జిల్లా, స్తంభాల గ్రామం వాస్తవ్యులు శ్రీ బండ్రెడ్డి దుర్గా పవన్ కుటుంబ సభ్యులు ?1,00,001రూపాయ ల డి. డి. ని ఆలయ అధికారులను కలిసి విరాళంగా అందజేశారు. అనంతరం ఆలయ అధికారులు అమ్మవారి దర్శనం వేద ఆశీర్వచనం శేష వస్త్రం అమ్మవారి చిత్రపటం అందజేశారు



# రైజ్‌తో మహిళల వ్యాపార కలలకు రెక్కలు

### ప్రత్యేక కేంద్రంతో మహిళల వ్యాపార శక్తికి సరికొత్త దిశ

### నైపుణ్య శిక్షణ, వనరులను సద్వినియోగం చేసుకోండి — జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**ఇబ్రహీంపట్నం ఫిబ్రవరి 2 (మనం న్యూస్ ):** రూరల్ ఇంక్యుబేషన్, స్కిల్లింగ్ అండ్ ఆంత్రప్రెన్యూర్‌షిప్ సెంటర్ (రైజ్)తో మహిళల వ్యాపార కలలకు రెక్కలు వస్తాయని.. ఈ కేంద్రంలోని నైపుణ్య శిక్షణతో పాటు అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ స్వయం సహాయక సంఘ మహిళలకు సూచించారు. కలెక్టర్ లక్ష్మీశ సోమవారం ఇబ్రహీంపట్నం మండలం, గుంటుపల్లిలోని రైజ్ కేంద్రాన్ని అధికారులతో కలిసి సందర్శించారు. స్వయం సహాయక సంఘ మహిళలకు రైజ్ కేంద్ర సందర్శనను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన 331 మంది స్వయం సహాయక సంఘ మహిళలకు ఆంత్రప్రెన్యూర్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ (ఈడీపీ) కింద వర్క్‌షాప్ నిర్వహించడం జరిగిందన్నారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్ది ఆర్థికంగా ఎదిగేందుకు చేయూత




నివ్వనున్నట్లు తెలిపారు. ఒక కుటుంబం ఒక పారిశ్రామికవేత్త సంకల్పాన్ని నేరవేర్చేందుకు ఈ రైజ్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. మహి ళలకు స్కిల్ డెవలప్మెంట్, మార్కెటింగ్, ఫైనాన్స్, సోషల్ మీడియా ప్లాట్ఫామ్ వినియోగం వంటి అంశాలలో పూర్తిస్థాయి లో శిక్షణ అందించడం జరుగుతుం దన్నారు. రైజ్ శిక్షణ కేంద్రం నిర్వహణకు మేనేజర్ ను కూడా నియమించామని సెంటర్‌లో ఇంటర్నెట్, కంప్యూటర్ల సౌకర్యం అందుబాటులో ఉన్నాయని.. వీటిని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. మహిళల్లో దాగివున్న సృజనాత్మక శక్తిని గుర్తించి ప్రోత్సహించేందుకు ఈ కేంద్రం ఉపయోగపడుతుందని వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, ఏబీపీ బ్లాక్ కోఆర్డినేటర్ పి.శ్రీనివాస్, గ్రామ వార్డు సచివాలయాల ప్రత్యేక అధికారి జి.జ్యోతి తదితరులు పాల్గొన్నారు

# అసభ్య రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలి

### కల్తీ నెయ్యి ఉదంతం నుంచి దృష్టి మళ్లించేందుకే బూతుల రాజకీయం జోగి రమేష్ భాష

### ప్రజాస్వామ్యానికి ప్రమాదం : ఎమ్మెల్యే వసంత




**విజయవాడ రూరల్, గొల్లపూడి, ఫిబ్రవరి 2, (మనం న్యూస్) :** ప్రజాస్వామ్యంలో భావవ్యక్తీకరణ స్వేచ్ఛను మాజీ మంత్రులు దుర్వినియోగం చేస్తున్నారని, కల్తీ నెయ్యి ఉదంతాన్ని పక్కదోవ పట్టించేందుకే తీవ్ర అసభ్యకర పదజాలంతో కుట్రలు పన్నుతున్నారని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు తీవ్రంగా విమర్శించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని తన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాజ్యాంగం ఇచ్చిన స్వేచ్ఛను ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా ఉపయోగించడం సరికాదన్నారు. ఈ దుర్భాషల వల్లే గుంటూరు, ఇబ్రహీంపట్నం ప్రాంతాల్లో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయని తెలిపారు.

జోగి రమేష్ కల్తీమద్యం కేసులో అరెస్టై 83 రోజులు జైలులో ఉన్నప్పటికీ తన ప్రవర్తన మార్చుకోలేదని మండిపడ్డారు. పోలీసు అధికారులపై, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ రాజకీయాలను దిగజారుస్తున్నారని ఆరోపించారు. ఇబ్రహీంపట్నంలో సీఎం చంద్రబాబు, లోకేష్‌లపై 'ఏరా.. పోరా' అంటూ మాట్లాడటం అతని దురలవాట్లకు నిదర్శనమన్నారు. దేశంలోని సీనియర్ రాజకీయ నాయకులలో నారా చంద్రబాబు నాయుడు ఒకరని, రాష్ట్రానికి ఎన్నేళ్లుగా సేవలందించిన వ్యక్తి పై ఈ స్థాయి మాటలు అంగీకరించలేమన్నారు. జోగి రమేష్ వాడే భాష వల్లే అతని పట్ల ప్రజల్లో అసహనం పెరిగిందని, అదే పరిస్థితులు ఉద్రిక్తతకు దారి తీసాయని తెలిపారు. అయినప్పటికీ పోలీసులు, కూటమి నాయకులు సమయోచితంగా వ్యవహరించి పెద్ద నష్టాన్ని నివారించారని చెప్పారు. వ్యక్తిగత దూషణలు, బూతులు తిట్టడాన్ని వైసీపీ అధినాయకత్వం ప్రోత్సహిస్తోందని విమర్శించారు. ప్రతిపక్షంగా సద్విమర్శలు చేస్తే స్వీకరిస్తామని, కానీ దుర్భాషలు ఆడటం ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. 83 రోజులు జోగి జైలులో ఉన్న సమయంలో మైలవరం నియోజకవర్గం పూర్తిగా ప్రశాంతంగా ఉందని గుర్తు చేశారు. ప్రతిపక్ష కార్యక్రమాలకు ఎలాంటి అడ్డంకులు లేకుండా సవ్యంగా జరిగాయని చెప్పారు. తెలుగుదేశం పార్టీ సంస్కారవంతమైన రాజకీయాలను నమ్ముతుందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అలాంటి రాజకీయాలే నేర్పారని అన్నారు. అయితే జోగి రమేష్ ఇదే భాష కొనసాగిస్తే తామూ రాజకీయంగా గట్టిగా స్పందించాల్సి వస్తుందని హెచ్చరించారు. గౌరవం ఇచ్చి పుచ్చుకోవాలన్నదే తమ ఉద్దేశమని, భాష మార్చుకుని హుందాగా వ్యవహరించాలని జోగి రమేష్‌కు హితవు పలికారు.

# శ్రీ కనకదుర్గమ్మవారికి గొడుగు ఎల్ఈడి లైట్లు అందజేసిన భక్తులు



**విజయవాడ ఇంద్రకీలాద్రి ఫిబ్రవరి 2 (మనం న్యూస్ )**ఏలూరు జిల్లా నారాయణ పురంకు చెందిన ఎస్. అప్పారావు దంపతులు . సుమారు 70 వేలు విలువ చేసే – గొడుగు ఎల్ ఇడి లైట్ ల ను ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ గాంధీ కి అప్పగించారు. ఆలయంలో ఉపయోగించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు అవ్వారు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# సుస్థిర ఆర్థిక వృద్ధికి చేయూతగా ఆర్‌టీఐహెచ్ వినూత్న ఆలోచనలను ఆచరణలో పెట్టేందుకు కృషిఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

**విజయవాడ కలెక్టరేట్ ఫిబ్రవరి 2 (మనం న్యూస్ )** ముఖ్యమంత్రి దార్శనికతకు ప్రతిరూపమైన ఒక కుటుంబం–ఒక పారిశ్రామికవేత్త నినాదాన్ని సాకారం చేసేందుకు రతన్‌టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్) అడుగులు వేస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.

సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన ఇగ్నైట్ సెల్‌లో ఆర్‌టీఐహెచ్ ఆధ్వర్యంలో మూడు స్టార్టప్‌లు, రెండు ఎంఎస్ఎంఈలు తమ ఉత్పత్తులను ప్రదర్శించాయి. సింటాక్స్ లెన్స్, ఈటీ ఆర్గానిక్స్ తదితర సంస్థల ఉత్పత్తులను కలెక్టర్ లక్ష్మీశ పరిశీలించి.. పరిశ్రమల అభివృద్ధికి అవసరమైన సహాయసహకారాలను పూర్తిస్థాయిలో అందించడం జరుగుతుందన్నారు. ఈ



సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ఓ చిన్న ఆలోచన సరికొత్త ఆవిష్కరణకు, ఆపై విజయవంతమైన పరిశ్రమ స్థాపనకు కారణమవుతుందని.. రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ స్టార్టప్‌లకు సరికొత్త ప్రోత్సాహమిస్తోందన్నారు. ఎనికేపాడు లోని ఆర్‌టీఐహెచ్ స్పోక్ ద్వారా స్టార్టప్ లను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. విద్యాసంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంటూ యువతను పారిశ్రామికవేత్తలుగా ఎదిగేలా శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఎనిమిది వేల మందికిపైగా ఔత్సాహికులకు అవగాహన కల్పించామన్నారు. ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్, అగ్రిటెక్, హెల్త్ టెక్, ఫుడ్ టెక్, ఎడ్యూటెక్ వంటి ఎమర్జింగ్ సాంకేతికతలను ప్రోత్సహించడమే కాకుండా ఆయా రంగాల్లో సుస్థిర ఉపాధి అవకాశాలను సొంతం చేసుకునేలా కృషి చేస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీశ వివరించారు. కార్యక్రమంలో ఆర్‌టీఐహెచ్ స్పోక్ బృంద సభ్యులు సీహెచ్ శ్రీనివాస్, ఇమ్మాన్యుయేల్ తదితరులు పాల్గొన్నారు

# రాష్ట్రంలో శాంతి, సంక్షేమం-అభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబు పాలన : వైసిపి అరాచక రాజకీయాలు

## వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి కి వైలెన్స్ కావాలి, సీఎం చంద్రబాబు కి సైలెన్స్ కావాలి

## రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్ మీరా వెల్లడి

**విజయవాడ తూర్పు ఫిబ్రవరి 2 (మనం న్యూస్) :** విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో మీడియా సమావేశం వైసీపీ నాయకులు మనస్తత్వం అరాచకం, గొడవలు ప్రజల కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేసే పార్టీ టిడిపి.వైసిపి నాయకులు నోరు అదుపులో పెట్టుకోవాలి. అభిమానులు వైసిపి నాయకులకే కాదు... సీఎం చంద్రబాబు కి మంత్రి లోకేష్ కి అభిమానులు ఉంటారు

రాష్ట్రంలో ఇటీవల చోటు చేసుకుంటున్న పరిణామాలకు... వైసిపి నాయకుల బాధ్యతారాహిత్యమైన మాటలు, ప్రవర్తనే కారణమంటూ రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్ మీరా మండిపడుతూ... ఇలాంటి దురదృష్టకర సంఘటనలు జరగకూడదని తెలుగుదేశం పార్టీ కోరుకుంటుందన్నారు. ఎమ్మెల్యే వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి తన రాజకీయ స్వలాభం కోసం వైలెన్స్ కోరుకుంటుంటే, సీఎం చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడుతూ అభివృద్ధిపై దృష్టి సారించారని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లపై వైసిపి నాయకులు అంబటి రాంబాబు, జోగి రమేష్ చేసిన అనుచిత వ్యాఖ్యలు ఖండిస్తూ...రాష్ట్ర దూదేకుల ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ కె.నాగుల్ మీరా సోమవారం గురునానక్ కాలనీలోని ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో టిడిపి సీనియర్ నాయకులు కోగంటి రామారావుతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగుల్ మీరా మాట్లాడుతూ సీఎం చంద్రబాబు పై తాను అలా మాట్లాడి వుండకూడదని వైసిపి నేత అంబటి రాంబాబు చెబితే... పులివెందుల ఎమ్మెల్యే జగన్ మోహన్ రెడ్డి అండగా వుంటానని, శాంతి భద్రతలు కాపాడటంలో పోలీసులు విఫల మైయ్యారని మాట్లాడటం హాస్యాస్పదంగా వుందన్నారు. పోలీసులు లేకపోతే అంబటి రాంబాబు పరిస్థితి చాలా దారుణంగా వుండేదని వీడియో క్లిపింగ్స్ చూస్తే అర్థమవుతుందన్నారు. ఇటువంటి ఘటనలు జరగటం దురదృష్టకరం .....ఇటువంటి జరగకూడదనే టిడిపి కోరుకుంటుందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలోలో టెలికాన్ఫరెన్స్ జరిగిందని ఇలాంటి ఘటనలు పునరావృత్తం కాకుడదని చెప్పటం జరిగిందన్నారు...సంపదను సృష్టించి, ఆ సంపద ద్వారా పేద, బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమంతో పాటు అభివృద్ధి అందించాలన్నదే సీఎం నారాచంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్డీయే కూటమి ప్రభుత్వం ఆ దిశగా పాలన సాగిస్తోందన్నారు. వైసిపి నాయకులు పలు కేసుల్లో జైలుకు వెళ్లి విడుదలైన తర్వాత ఊరేగింపులు చేసుకోవటం ఇదేమి సంప్రదాయమో అర్థం కావటం లేదన్నారు.గత ప్రభుత్వ పాలనలో వై.ఎస్.జగన్ ను ఒక మాట అన్నాడని కొమ్మారెడ్డి పట్టాభిరామ్ ఇంటి పై, పార్టీ ఆఫీస్ పై అల్లరి మూకలను పంపించి దాడి చేయించి, .ఉద్యోగస్తులను కూడా రాడ్లు పెట్టి కొట్టించారు కదా....మరి ఆనాడు తప్పు అనిపించలేదా అంటూ ప్రశ్నించారు. ఆనాడు తన గురించి మాట్లాడితే అభిమానులు స్పందిస్తారని వై.ఎస్.జగన్ అన్నాడు...అభిమానులు సీఎం



చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ లకు వుండరా అంటూ ప్రశ్నించారు. వాళ్లు స్పందించరని వై.ఎస్.జగన్ తో పాటు వైసిపి నాయకులు ఎలా అనుకుంటారని ప్రశ్నించారు. వై.ఎస్.జగన్ డైవర్షన్ పాలిటిక్స్ కి అలవాటు పడ్డాడని తెలిపారు. రాష్ట్రంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించి పెట్టుబడులు రాకుండా... యువతకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేయాలనే లక్ష్యంతో వై.ఎస్.జగన్ పనిచేస్తున్నారని మండిపడ్డారు. ఆనాడు జైలు కెళ్లి విడుదలైన సమయంలో జగన్ మోహన్ రెడ్డి ఊరేగింపు చేశాడు కాబట్టి...జైలు వెళ్లి విడుదలైన వైసిపి నాయకులకు ఊరేగింపు చేయటం ఒక అలవాటుగా మారిందన్నారు. తన ఇంటికి మీదకి వచ్చినప్పుడు అమ్మ,నాన్న, భార్య పిల్లలు వున్నారని జోగి రమేష్ అంటున్నాడు..మరి ఆనాడు కొమ్మారెడ్డి పట్టాబి రామ్ ఇంటి పైకి దాడికి వెళ్లినప్పుడు ఆ ఇంట్లో భార్య పిల్లలు లేరా అంటూ ప్రశ్నించారు. వైసిపి గుండాలు దాడి చేసే సమయానికి ముందే పట్టాభి భార్య మార్కెట్ కి వెళ్లటం జరిగిందని, ఆ పట్టాబి కూతుర్ని పనిమనిషి బాత్ రూమ్ లో గంట సేపు దాచి పెట్టిందన్నారు. ఇప్పుడు మాట్లాడుతున్న వై.ఎస్.జగన్ ఆ నాడు ఇది సరైన విధానం కాదని ఎందుకు మాట్లాడలేదో సమాధానం చెప్పాలంటూ డిమాండ్ చేశారు.

తెలుగు దేశం పార్టీకి కోటి మంది కార్యకర్తలు వున్నారని అందులో కొంతమందికి ఆవేశం కలిగి ఇలాంటి ఘటనలు జరిగి వుండొచ్చు...ఇలాంటి ఘటనలు జరగకూడదనే తెలుగుదేశం పార్టీ నాయకుల ఆలోచన అన్నారు. జోగి రమేష్ తన ఇంటి దగ్గరికి వస్తే ఇంత బాధపడుతున్నావు కదా...పద్నాలుగు ఏళ్లు సీఎంగా చేసిన సీఎం చంద్రబాబు ఇంటి పైకి వెళ్లినప్పుడు ఈ ఆలోచన రాలేదా అంటూ ప్రశ్నించారు. కల్తీ మద్యం కేసులో జైలుకి వెళ్లిన జోగి రమేష్ ఏదో మహానేత లా ఊరేగింపుగా వెళ్లి సీఎం చంద్రబాబు , డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ లను పట్టుకుని నీ నోటికి వచ్చినట్లు మట్లాడతావా? అంటూ దుయ్యబటరు

వైసిపి నాయకుల పాలన, భాష, దురాగతాలు, ఆరాచకాలకు ప్రజలు విసుగు చెంది ఇటువంటి ఆరాచక పాలన, నిర్బంద పాలన వద్దనుకొని ప్రజలు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలు చేసే నాయకుడు కావాలని...కులాలు, మతాలకు అతీతంగా ఎన్డీయే కూటమికి 164 సీట్లు ఇచ్చి నారా చంద్రబాబు నాయుడు సీఎంగా గెలిపించుకున్నారన్నారు. ప్రజలు జగన్ కి ఓట్లు వేయకపోవటానికి అసంతృప్తి కారణం కాదని...ప్రజలు జగన్ ను వద్దనుకోని ఎన్డీయే కూటమికి ఓట్లు వేశారని తెలిపారు. అసంతృప్తి వేరు వద్దనుకోవటం వేరు..ఈ తేడాని జగన్ గమనించాలన్నారు... రాష్ట్ర ప్రజల్లో ఏ ఒక్కరు కూడా వై.ఎస్ జగన్ కావాలని కోరుకోవటం లేదన్నారు.

# బీసీ నాయకులే లక్ష్యంగా దాడులు చేయడం హేయమైనా చర్య.

### జాతీయ బీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోను దుర్గా నరేష్

**గాంధీనగర్ ఫిబ్రవరి 2 మనం న్యూస్:** రాష్ట్రంలో ప్రజల సమస్యలను గాలికి వదిలేసి బీసీ నాయకులే లక్ష్యంగా దాడులు నిర్వహించడం హేయమైన చర్య అని జాతీయ బి.సి. సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్ ఎ.పి. స్టేట్ ప్రెసిడెంట్ బోను దుర్గానరేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రాజకీయ సంస్కృతికి విరుద్ధంగా కూటమిపాలన సాగుతోందని, ఒక్క బీసీలే కాకుండా ఎస్సీ ఎస్టీ మైనార్టీ అన్ని వర్గల ప్రజలు కూటమి ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర అభివృద్ధి కోసం, బీసీల సంక్షేమాభివృద్ధి కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో తమ నిరసనను తెలియజేయునన్నట్లు, బీసీలందరూ ఈ నిరసన కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు.

రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై జాతీయ బి.సి. సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్ ఎ.పి. స్టేట్ ప్రెసిడెంట్ బోను దుర్గానరేష్ విజయవాడ వెటర్నరీ కాలనీ లోని తన ఇంటి వద్ద మీడియాతో మాట్లాడారు రాష్ట్రంలో ప్రస్తుతం ఒక అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తుందని, బీసీలే లక్ష్యంగా దాడులు నిర్వహిస్తూ ప్రజల సమస్యలను కూటమి ప్రభుత్వం గాలికి వదిలేసిందన్నారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా తిరుపతి లడ్డు, రాజకీయ కక్ష్య సాధింపు, మద్యం కుంభకోణం, మెడికల్ ప్రైవేటీకరణ ఈ నాలుగు అంశాలపైనే కూటమి నాయకులు దృష్టి సారించారు తప్ప, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ వర్గాల సంక్షేమ అభివృద్ధినీ విస్మరించారని మండిపడ్డారు.

రాష్ట్రంలో ప్రజల సమస్యలను గాలికి వదిలేసి బీసీ నాయకులే లక్ష్యంగా దాడులు నిర్వహించడం హేయమైన చర్య అని, రాజకీయ కక్ష సాధింపుగా జరుగుతున్న దాడులలో ప్రాణ నష్టం ధన నష్టం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని సూటిగా ప్రశ్నించారు. రాష్ట్రంలో రాజకీయ సంస్కృతికి విరుద్ధంగా కూటమిపాలన సాగుతోందని, ఒక్క బీసీలే కాకుండా ఎస్సీ ఎస్టీ మైనార్టీ అన్ని వర్గ ప్రజలు కూటమి ప్రభుత్వంలో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని మండిపడ్డారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర అభివృద్ధి కోసం, బీసీల సంక్షేమాభివృద్ధి కోసం ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో తమ నిరసనను తెలియజేయునన్నట్లు, బీసీలందరూ ఈ నిరసన కార్యక్రమానికి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ బి.సి. సంక్షేమ సంఘం, ఆంధ్రప్రదేశ్ ఎ.పి స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అజయ్ గౌడ్, సిటీ ప్రెసిడెంట్ సుధీర్, స్టేట్ యూత్ ప్రెసిడెంట్ రంగు విక్రమ్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.



# కల్తీ నెయ్యిలో జంతు అవశేషాలు వున్నాయని ఎన్.డి.డి.బి నిర్ధారించింది

## రాష్ట్రాభివృద్ధికి కేంద్ర బడ్జెట్ ఊతం...రాష్ట్ర టిడిపి నాయకులు మాదిగాని గురునాథం వెల్లడి



**విజయవాడ తూర్పు ఫిబ్రవరి 2 (మనం న్యూస్ )**వైసిపి హయంలో తిరుమల తిరుపతి దేవస్థానం లడ్డు ప్రసాదంలో వాడిన కల్తీ నెయ్యిలో జంతు అవశేషాలు వున్నాయని ఎన్.డి.డి.బి నిర్ధారించిందని టిడిపి రాష్ట్ర నాయకులు మాదిగాని గురునాథం తెలిపారు. కల్తీ నెయ్యి విషయం లో వైసిపి నాయకులు చేస్తున్న దుష్ప్రచారాన్ని ఖండిస్తూ....దేశ ప్రగతి తో పాటు రాష్ట్రాభివృద్ధికి దోహదం చేసే విధంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కేంద్ర బడ్జెట్ 2026 ను స్వాగతిస్తూ సోమవారం గురునానక్ కాలనీలోని విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ కార్యాలయంలో మాదిగాని గురునాథం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంఎస్ఎమ్ఈలు, హ్యాండ్లూమ్, టెక్స్ టైల్స్, బయో ఫార్మా, అరుదైన ఖనిజాలు , తయారీ రంగం , ప్రత్యేక ఆర్థిక మండళ్లు (ఎస్.ఈ.జెడ్స్) తదితర రంగాలకు ప్రోత్సాహకాల ద్వారా ఉపాధి కల్పన ఈ బడ్జెట్ తోడ్పడుతుందన్నారు. వైసిపి నాయకులు నోరు అదుపులో పెట్టుకోని మాట్లాడాలని హెచ్చరించారు. డైవర్షన్ పాలిటిక్స్ కి అలవాటు పడ్డ ఎమ్మెల్యే జగన్ తన బ్యాచ్ తో రాష్ట్రంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించటానికి ఒక ప్రణాళిక బద్ధంగా ప్రయత్నిస్తున్నారని...అయితే వైసిపి నాయకుల డ్రామాలు అర్ధమైన ప్రజలు వాస్తవాలు గ్రహిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో వైసిపి రాష్ట్రంలో భూస్థాపితం కావటం ఖాయమన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పరిశపోగు రాజేష్(దళిత రత్న ) పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" మొత్తం 107" ఫిర్యాదులు



**విజయవాడ క్రైమ్ ఫిబ్రవరి 2 (మనం న్యూస్ )** ప్రజాసమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం ఉదయం 10.00 నుంచి 13.00 గంటల వరకు ఎన్టీఆర్ జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం నిర్వహణ. పోలీస్ కమిషనర్ ఎస్.వి.రాజ శేఖర బాబు, ఐపీఎస్ ఆదేశాల మేరకు డీసీపీ శ్రీమతి ఎ.బి.టి.ఎస్. ఉదయారాణి, ఐపీఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. బాధితుల నుండి మొత్తం 107 ఫిర్యాదులు స్వీకరించి, ప్రత్యక్షంగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఫిర్యాదుల వివరాలు భూ / ఆస్తి వివాదాలు, నగదు లావాదేవీలు -- 64.భార్యాభర్తలు, కుటుంబ కలహాలు - 06, వివిధ మోసాలు - 08.మహిళా సంబంధిత నేరాలు - 05. దొంగతనాలు - 06, కొట్లాటలు - 02.ఇతర వివిధ సమస్యలు - 16. ఈ కార్యక్రమంలో ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని ఫిర్యాదుల పరిష్కారానికి సహకరించారు.

# 2026 దేశ బడ్జెట్ అమోఘం




**మచిలీపట్నం. ఫిబ్రవరి 2 మనం న్యూస్:** దేశ చరిత్రలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం 247 వికసితభారత్ లక్ష్యంగా సుస్థిరమైన దూరదృష్టితో కలిగిన సమతుల్య బడ్జెట్ను ప్రవేశపెట్టడం పట్ల కృష్ణా జిల్లా బిజెపి శాఖ ఆధ్వర్యంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కృష్ణా జిల్లా బిజెపి అధ్యక్షులు తాతినేని శ్రీరామ్, రాష్ట్ర ఏపీఎస్డిప డైరెక్టర్ రాజబాబు పాల్గొన్నారు. బిజెపి జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ను ప్రవేశపెట్టడం జరిగిందని, వికసితభారత లక్ష్యంగా అన్ని రంగాల అభివృద్ధి కోసం నిధులను కేటాయించడం శుభ పరిణామమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అత్యధికంగా నిధులను కేటాయించి ఏఐ సెమీ కండక్టర్ లను తయారు చేసే విధంగా పరిశ్రమల ప్రోత్సాహకాలు ఇవ్వడం ఎంతో ఆనందదాయకమని తెలిపారు. 12 లక్షల కోట్ల రూపాయలతో ఆంధ్ర ప్రదేశ్ కు కనెక్టివిటీ ఉండేవిధంగా హైస్పీడ్ క్యారీ డారులను నిర్మించడం ద్వారా ప్రత్యక్షంగా పరోక్షంగా కొన్ని వేల మందికి ఉపయోగ కరంగా ఉంటుం దని రవాణా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా నిర్మల సీతారామన్ నిధులను కేటాయించినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. కోస్తా తీర ప్రాంత జిల్లాలైన కృష్ణాజిల్లాకు మత్స్యకారుల సంక్షేమం కోసం రాయితీలు ఏర్పాటు చేయడం పన్నులను తగ్గించడం పట్ల మత్స్య సంపద ఎగుమతులకు ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. త్రాగునీటి బాధల నుండి విముక్తి కల్పించడానికి అమృత్ వంటి పథకాల ద్వారా పోలవరం పూర్తిచేసే విధంగా చర్యలు కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్నందుకు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.